BHARATH SAMACHAR DIGITAL

12, అక్టోబర్ 2024, శనివారం భారత్ సమాచార్

చరిత్రలో ఈ రోజు అక్టోబర్ 12



భారత్ సమాచార్, నేటి ప్రత్యేకం ;

నేటి ప్రత్యేకం

సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన రోజు.

ప్రపంచ దృష్టి దినోత్సవం.

ప్రముఖుల జననాలు

1911: విజయ్ మర్చంట్, భారత క్రికెట్ జట్టు మాజీ క్రీడాకారుడు .

1917: బూర్గుల రంగనాథరావు, తెలుగు, సంస్కృతం, ఆంగ్లం, మరాఠి, ఉర్దూ, హిందీ భాషలలో ప్రావీణ్యం పొందారు. వీరు పలు గ్రంథాలు రచించడమే కాకుండా ఆకాశవాణి నుంచి వీరి చాలా కథలు, నాటికలు ప్రసారమయ్యాయి.

1918: పి.ఎస్. రామకృష్ణారావు, తెలుగు సినిమా నిర్మాత, రచయిత, దర్శకులు. (మ.1986)

1929: రామినేని అయ్యన్న చౌదరి, సంఘసేవకుడు, దాత, కళాపోషకుడు, విద్యావేత్త.

1932: యుషిరో మియురా, తన 70వ యేట, 75వ యేట, 80వ యేట ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కి గిన్నీస్ బుక్‌లో స్థానం సంపాదించుకున్న జపాన్‌కు చెందిన పర్వతారోధకుడు.

1936: రావినూతల శ్రీరాములు బహుగ్రంథకర్త, వ్యాసరచయిత.

1945: పంతుల జోగారావు, వీరి కథనశైలి సూటిగా, సరళంగా, స్వీయానుభవంలో వాస్తవానికి దగ్గరగా ఉంటుంది.

1948: ప్రాతిమా బేడి, ఒడిస్సీ సాంప్రదాయ భారతీయ నృత్య కళాకారిణి.

1955: హేమా చౌదరి, దక్షిణ భారత సినిమా నటి.

ప్రముఖుల మరణాలు

1967: రామమనోహర్ లోహియా, సోషలిస్టు నాయకుడు, సిద్ధాంతకర్త. భారతదేశంలోని ఇప్పటి సోషలిస్టులకు ఆదిగురువు ఆయన. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో రహస్యంగా రేడియో స్టేషను పెట్టాడు.

1993: పెండేకంటి వెంకటసుబ్బయ్య, రాజకీయ నాయకుడు, పార్లమెంటు సభ్యుడు, మాజీ గవర్నరు.

2012: ఘండికోట బ్రహ్మాజీరావు, ఉత్తరాంధ్ర రచయిత, సాహితీ వేత్త.

చారిత్రక సంఘటనలు

1965: 19వ వేసవి ఒలింపిక్ క్రీడలు మెక్సికోలోప్రారంభమయ్యాయి.

1998: ఢిల్లీ ముఖ్యమంత్రిగా సుష్మా స్వరాజ్ ప్రమాణ స్వీకారం.

1999: ప్రపంచ జనాభా 600 కోట్లకు చేరిన రోజుగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది.

2000: జే ఎం ఎం ముడుపుల కేసులో పూర్వపు ప్రధానమంత్రి పి వి నరసింహారావు కు, బూటాసింగుకు కోర్టు మూడు సంవత్సరాల కఠిన కారాగారం, 2 లక్షల జరిమానా విధించింది. (తరువాత వీరిద్దరూ నిర్దోషులుగా బయటపడ్డారు).

మరికొన్ని ప్రత్యేక కథనాలు...

> చరిత్రలో ఈ రోజు అక్టోబర్ 11

© 2024 Bharath Samachar